274) గుజ్జరి/వరాళి

ప|| హేయమేమిలేదు జగమంతా రుచికరమే| మాయావికారమిది మలసెట్టురోసునో||

చ|| కాయధారణములింపు కాంతల భోగములింపు| ఆయతమై వారి వారి యాహారాలింపు|

************************************************************************************



************************************************************************************

సోయగపు గన్నులను చూచేటి వేడుకలింపు| చాయ మనసొడబడి సమ్మతించితేను||

చ|| పలుకులెల్లానింపు భావములెల్లా నింపు| చెలరేగి తమ తమ చేతలింపు|

జలమల సంగతుల సహజములవి యింపు| వొలిసి తమ మనసు తొడబడితేను||

చ|| తగిన జన్మములింపు తమచక్కదనాలింపు| జగతివారికి వారి జాతులింపు|

నిగిడి శ్రీవేంకటేశ నీమహిమలేయని| ఒగరులేక మనసొడబడివుంటేను||